రాగం : వరాళి

తాళం :

రచన : శ్రీరామదాసు

సంగీతం :

గానం :

# 170. అదిగో భద్రాద్రి

ప॥ అదిగోభద్రాద్రి గౌతమి ఇదిగో చూడండి

అదిగోభద్రాద్రి గౌతమి ఇదిగో చూడండి

అదిగోభద్రాద్రి గౌతమి ఇదిగో చూడండి

అదిగోభద్రాద్రి గౌతమి ఇదిగో చూడండి

చ॥1 ముదముతో సీతా ముదిత లక్షణుడు

కలసి కొలువగా రఘుపతి యుండెడి

ముదముతో సీతా ముదిత లక్షణుడు

కలసి కొలువగా రఘుపతి యుండెడి ॥అదిగో...॥

చ॥2 చారుస్వర్ణ ప్రాకార గోపుర

ద్వారములతో సుందరమై యుండెడి

చారుస్వర్ణ ప్రాకార గోపుర

ద్వారములతో సుందరమై యుండెడి ॥అదిగో...॥

చ॥3 అనుపమానమై అతిసుందరమై
తనరు చక్రమది ధగధగ మెరిసెడి
అనుపమానమై అతిసుందరమై
తనరు చక్రమది ధగధగ మెరిసెడి ॥అదిగో...॥

చ॥4 కలియుగమందున గల వైకుంఠము
అలరుచున్నది నయముగ మ్రొక్కుడి
కలియుగమందున గల వైకుంఠము
అలరుచున్నది నయముగ మ్రొక్కుడి ॥అదిగో...॥

చ॥5 శ్రీకరముగ నిల రామదాసుని
ప్రాకటముగ బ్రోచే ప్రభువాసము
శ్రీకరముగ నిల రామదాసుని
ప్రాకటముగ బ్రోచే ప్రభువాసము ॥అదిగో...॥